క్లుప్తంగా

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఏఎంవీఐ విక్రమ్ అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేటలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, ప్రిన్సిపల్ జగన్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి



బాన్సువాడ : విద్యార్థులను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు నాగిరెడ్డి అన్నారు. సోమవారం సరస్వతి శిశుమందిర్‌లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సెల్‌ఫోన్లు ఇవ్వడంతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సత్యనారాయణ, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



బాన్సువాడ : నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. సోమవారం బాన్సువాడలో ఏఐఎస్‌ఎఫ్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాలు విద్యార్థులకు భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా ఉండాలని, విద్యార్థులకు కాళ్లకు సంకెళ్లు వేసే విధంగా ఉండవద్దని అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ మండల కన్వీనర్ వంశీనాయక్, నాయకులు శ్రీకాంత్, శ్రీధర్, రాజు, రమేష్, బాలజీ, సాయికుమార్, అర్జున్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి



ఎల్లారెడ్డి: మున్సిపల్ కార్మికులకు పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు బీఎల్‌టీయూ నాయకులు సోమవారం ధర్నా చేశారు. మున్సిపల్ కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఎల్ఐసీకి సబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ జగ్జీవన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఎల్‌టీయూ నాయకులు వెంకట్, మధు తదితరులన్నారు.

ఎల్‌వోసీ అందజేత



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ కార్యకర్త రామాగౌడ్‌కు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సోమవారం రూ. లక్ష ఎల్‌వోసీని అందించారు. అన్నాసాగర్ గ్రామానికి చెందిన రామాగౌడ్‌కు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సకు గాను సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. లక్ష ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే అందించారు.

జప్తిజాన్కంపల్లిలో కంటి వైద్య శిబిరం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో సోమవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కంటి శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్యులు హరికిషన్ రావు గ్రామంలోని 52 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వీరిలో 21 మందికి దృష్టిలోపం ఉన్నదని, మరో 13 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నదని గుర్తించినట్లు పీహెచ్‌సీ వైద్యులు సృజన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిలు, ఇబ్బంది లావణ్య, సంధ్యారాణి తదితరులున్నారు.

దైవభక్తిని పెంపొందించుకోవాలి



లక్ష్మీనగర్‌తండాలో సేవాలాల్ మహరాజ్ ఆలయం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

భిక్కనూరు : ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ శివారులోని లక్ష్మీనగర్ తండాలో గిరిజలను ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహరాజ్ దేవాలయం నిర్మాణానికి భూమిపూజ చేసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతిఒక్కరూ పిల్లలకు చిన్నప్పటి నుంచి దైవభక్తి గురించి వివరించాలన్నారు. అలాగే రామయణం,మహభారతం గురించి వివరించాలన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ ప్రతిరోజు ఆరగంట పాటు దైవచింతనకు పాటుపడాలన్నారు. ఆయన వెంట గిరిజన నేతలు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టేక్రియాల్ గ్రామస్తుల నిరసన



నిరసనలో పాల్గొన్న గ్రామస్తులు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని టేక్రియాల్ డిస్టిలరీ భూమి విషయమై కౌన్సిలర్ జే శంకర్ వైఖరికి నిరసనగా రెండోరోజు సోమవారం గ్రామస్తులు దీక్షలు చేపట్టారు. డిస్టిలరీ యాజమాన్యం నాడు సర్పంచ్‌గా ఉన్న శంకర్‌రావుకు ఇవ్వగా ఆయన తన భార్యపేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇప్పుడు గ్రామ అవసరాలకు ఇవ్వమంటే తప్పించుకుంటు, మొండిగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులకు భూమిని అప్పగించే వరకు ఉద్యమిస్తామని నిరసన కార్యక్రమాలు చేపడుతామని టేక్రియాల్ గ్రామస్తులు అన్నారు. ఈ విషయమై కౌన్సిలర్ శంకర్‌రావు మాట్లాడుతూ కొంతమంది గ్రామ బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టించే విధంగా డిస్టిలరీ భూమి విషయమై తనపై ఆరోపణలు చేస్తున్నారని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్ జే శంకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ ప్లాట్లకు సంబంధించిన భూమిని కబ్జా చేసిన వారే తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు, మిగిలిన భూమిని పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నట్టు శంకర్‌రావు పేర్కొన్నారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలి



మాట్లాడుతున్న సంక్షేమ శాఖ అధికారి బాగయ్య

దోమకొండ : మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి డీహబ్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ బచావోపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బాగయ్య మాట్లాడారు. ప్రతి విద్యార్థికి యోగా, ధ్యానంతో చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు. బాలికల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో రోశిష్మ, మోటివేషనల్ స్పీకర్ రాము, కళాశాల ప్రిన్సిపల్ శివరాం, మండలానికి చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే ఎరువులు విక్రయిస్తున్నాం



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ గొండ్ల సిద్ధరాములు

భిక్కనూరు : ప్రభుత్వం నిర్ణయించి ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయిస్తున్నామని డీసీసీబీ డైరెక్టర్, జంగంపల్లి విండో చైర్మన్ గొండ్ల సిద్ధరాములు అన్నారు. సోమవారం ఆయన జంగంపల్లి సింగిల్‌విండోలో మాట్లాడుతూ తాము కంపని నుంచి 20:20:13 ఎరువులను తెప్పించామని మండలంలోని అన్ని సింగిల్‌విండోలో రూ. 1,200 చొప్పున బస్తాను విక్రయించారని తమ విండోలో కూడా అదే ధరకు విక్రయించామన్నారు. దోమకొండ, ముత్యంపేట సింగిల్‌విండోల్లో ఇదే ఎరువు బస్తాను రూ. 1,150లకు విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. తాము కంపెనీ నుంచి తీసుకుంటున్నామని వారు ప్రైవేట్ డీలర్ల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారన్నారు. విండోలో ఏలాభం వచ్చినా విండోలనే జమ చేస్తామన్నారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నిబంధనల మేరకే ఎరువులను విక్రయించామన్నారు. విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, సీఈ వో రమేష్, విండో డైరెక్టర్లు సావసాని శివకుమార్ తదితరులున్నారు.

చదువులో సేవ భాగం కావాలి



పరశురాంగౌడ్‌ను సన్మానిస్తున్న వలంటీర్లు

కామారెడ్డి అర్బన్ : విద్యార్థులు చదువులో భాగంగా జాతీయ సేవా పథకం సామాజిక సేవకార్యక్రమాల్లో పాల్గొనడం ఒక అవకాశంగా తీసుకోవాలని రాష్ట్ర ఆడిట్ డీడీ జి పరశురాం గౌడ్ అన్నారు. కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ లింగాయపల్లిలో నిర్వహిస్తున్న శీతకాల ప్రత్యేక శిబిరాన్ని సోమవారం చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఆడిట్ డీడీ పరుషరాం గౌడ్ సందర్శించి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వ్యక్తిత్వ వికాసంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేశ్, అకడమిక్ సమన్వయకర్త వి.శంకర్, ప్రోగ్రాం అధికారి జి.చంద్రశేఖర్‌గౌడ్, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

భిక్కనూరు : మండల కేంద్రంలోని రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార సదస్సును మంగళవారం ఏర్పాటు చేసినట్లు దోమకొండ ట్రాన్స్‌కో ఏడీ కిరణ్ చైతన్య అన్నారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్‌పర్సన్ ఎస్ రామకృష్ణ, సభ్యులు ఎల్ కిషన్, రాజాగౌడ్ అతిథులుగా హాజరవుతున్నారన్నారు.

7న మండల సర్వసభ్య సమావేశం

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం 7వ తేదీ బుధవారం రోజున ఎంపీపీ గరీబున్నిసాబేగం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. సమావేశం ఐకేపీ మీటింగ్ హాలులో ఉదయం 11 గంటలకు ప్రారభమవుతుందన్నారు.

లడ్డూల పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం భక్తులు అయోధ్య రాంమందిరానికి సంబంధించిన లడ్డూలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన భక్తులు భారీ సంఖ్యలో వెంకటేశ్వరాలయానికి తరలి వచ్చారు.

అద్వానీకి భారతరత్న ఇవ్వడం హర్షణీయం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ఎల్‌కే అద్వానికి భారత రత్న ఇవ్వడం హర్షించదగ్గ విషయమని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మార రమేశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

'అందెశ్రీకి సరైన గుర్తింపు'

కామారెడ్డి అర్బన్ : అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆమోదించడం హర్షణీయమని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేశారు.

విద్యార్థులకు కుస్తీ పోటీలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : ఈనెల 6వ తేదీన అండర్-15 బాలబాలికల కుస్తీ పోటీలు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. నిజామాబాద్ స్విమ్మింగ్ పూల్‌లో కామారెడ్డి జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనాలనుకునేవారు తమ ఒరిజినల్ ఆధార్‌కార్డుతో మంగళవారం ఉదయం పది గంటలకు హాజరుకావాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు 7వ తేదీన వరంగల్‌లో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలుంటాయన్నారు. క్రీడలలో పాల్గొనే వారు తమ కుస్తీ సూట్ వెంట తెచ్చుకోవాలని కామారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిలు తెలిపారు.

శివాలయానికి విరాళం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం దేవునిపల్లి శివాలయం శివభిక్ష అన్నదానం కోసం భక్తుడు తన్నీరు మధు రూ. 11వేల విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన కుసుమ దత్త్రాద్రి, భారతి కొడుకు సతీష్ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు నిట్టు నారాయణరావు, తన్నీరు శేఖర్, అర్చకులు శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

సర్టిఫికెట్ల అందజేత

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి బీడీ వర్కర్స్ కాలనీకి చెందిన మహిళలు నెలరోజుల పాటు దేవునిపల్లి అక్షయ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం వారికి అక్షయ సంస్థ డైరెక్టర్ భూపాల్ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ కాలనీ కౌన్సిలర్ మానస, గోపాలరావు, ఉపాధ్యాయులు స్వాతి, సౌందర్య, సరస్వతి, మహిళా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

యువసేన యూత్ కార్యవర్గం ఎన్నిక

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : రామారెడ్డి గ్రామానికి చెందిన యువసేన యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండకింది రమేశ్, ఉపాధ్యక్షుడు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి కాటం రవి, జాయింట్ సెక్రటరీ గొండ్ల లింబాద్రి, క్యాషియర్ తుపాకుల రామాగౌడ్ ఎన్నుకున్నారు. రామారెడ్డి సేవ కార్యక్రమాలతో పాటు క్రీడల నిర్వహణకు కృషి చేస్తామని అధ్యక్షుడిగా ఎన్నికైన బండకింది రమేశ్ తెలిపారు.

బాధిత కుటుంబానికి చేయూత

బీబీపేట : మండలంలోని యాడారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త వడ్ల సంగమేశ్వర్ ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆయన కుటుంబానికి బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఎంపీటీసీ లక్కర్సు రవి, వెంకట్‌రావు, హరీష్, వెంకటేశం, కిషన్ రావు, రాజిరెడ్డి, లింగం తదితరులున్నారు.

ఆస్పత్రిలో మానసిక వైద్య పరీక్షలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మానసిక వైద్య నిపుణుడు రమణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైక్రియాట్రిక్ సోషల్ వర్కర్ రాహుల్, వైద్యాధికారిణి ఆస్మా అఫ్షిన్, సీహెచ్‌వో నాగరాజు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎర్రాపహడ్ గ్రామస్తులు




తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహడ్‌కు చెందిన గ్రామస్తులు సోమవారం ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను కలిశారు. మర్యాదపూర్వకంగా కలసి తమ సమస్యలను తీర్చాలని కోరారు. గ్రామానికి చెందిన లక్ష్మన్‌చారీ, చిట్యాల సాయన్న తో పాటు మరికొందరు కలిసిన వారిలో ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

బాన్సువాడ రూరల్ : బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కొల్లూర్‌లో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా వాలింటీర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మద్ది గంగాధర్, అధ్యాపకులు రమ్యశ్రీ, శ్రీనివాస్‌రావు, జాఫర్, పాల్గొన్నారు. దేశాయిపేట్ గ్రామ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాసాల యాదాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం ముగిసింది. సోమేశ్వర్ గ్రామంలోనూ ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ముగించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ రుక్మిణి తెలిపారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా రేఖ



బీబీపేట : బీబీపేట మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా దోమకొండ డిప్యూటీ తహసీల్దార్ రేఖ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బీబీపేటలో పని చేసినటువంటి తహసీల్దార్ సత్యనారాయణ అనారోగ్యం కారణంగా రేఖను ఇన్‌చార్జి తహసీల్దార్‌గా నియమించినట్లు తెలిసింది.

విద్య,వైద్యంపై అవగాహన

బీబీపేట : మండలంలోని తుజాల్‌పూర్, శేరిబీబీపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల్లో దళిత బహుజన ఫ్రంట్, జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో విద్యా, వైద్యం, అభివృద్ధి అంశాలపైన అవగాహన కల్పించారు.

ప్రభుత్వ సలహాదారుకు సన్మానం



దోమకొండ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీని సోమవారం మండలానికి చెందిన పలువురు కలిసి సన్మానించారు. కామారెడ్డి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అమీర్ హుస్సేన్, ముత్యంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ ముత్తగారి శిరీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరవ ప్రసాద్‌రెడ్డి, మంగళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డెయిరీ టెక్నాలజీ అధ్యాపకులు..



కామారెడ్డి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీని కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. కళాశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా ప్రిన్సిపల్ సెక్రటరీ అదర్‌సిన్హాతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో షబ్బీర్ అలీకి అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు, డెయిరీ కళాశాల డీన్ శరత్‌చంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధికారికి సన్మానం



కామారెడ్డి అర్బన్ : ఆన్‌లైన్ ఆడిట్‌లో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన మల్టీజోన్-1 రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పి.రాము, జిల్లా ఆడిట్ అధికారి జే.కిషన్‌కుమార్‌ను సోమవారం అభినందించినట్లు టీఎన్‌జీవో ఆధ్వర్యంలో అభినందించినట్లు జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి బి సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, జిల్లా ప్రతినిధులు సుజన్‌రెడ్డి, ఆడిట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి సన్మానం




భిక్కనూరు : మండలంలోని జంగంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ వార్డు సభ్యులను సోమవారం బీజేపీ నేతలు సన్మానించారు. ఐదేళ్లుగా గ్రామాభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు తిర్మల్, బాల్‌రెడ్డి, పావని, స్వరూప, ప్రవిన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేశాం



రామారెడ్డి (ఎల్లారెడ్డి) : ఐదేళ్ల పదవీకాలంలో మద్దికుంట గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసినట్లుగా మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి అన్నారు. సోమవారం జీపీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డికి పాలకవర్గ సభ్యులకు సన్మానం చేశారు. రామ్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రజల సమస్యల తీర్చడానికి కృషి చేశారన్నారు. ఎంపీటీసీ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి హరిలత, మాజీ ఉపసర్పంచ్, నరేందర్ వీడీసీ అధ్యక్షుడు తదితరులున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో



జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ నాయకులు

కామారెడ్డి టౌన్ : ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రత్యూష రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహంలో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య ఘటనపై విచారణ వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్‌తో పాటు, ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల కుటుండాలకు రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మానస, సౌందర్య, అఖిల, నవ్య, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

భిక్కనూరు : రాష్ట్రంలో ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజు అన్నారు. సోమవారం ఆయన భిక్కనూరు మండల కేంద్రంలో రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యతకు కృషిచేయడంతో పాటు బీసీ డీ గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూప్‌లోకి ముదిరాజ్ కులాన్ని మార్చేందుకు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు మండల ముదిరాజు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగళ్ల స్వామి, ప్రతినిదులు నంద రమేష్, ఉప్పరి రాములు, గంగల రమేష్, ఉప్పరి శ్రీనివాస్, శ్రీకాంత్, మాణిక్యం గంగల్ల శ్రీనివాస్, నాగభూషణం పాల్గొన్నారు.

బల్దియాలో సమస్యలపై సమీక్ష



బల్దియా అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి టౌన్ : పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పాలన అందించాలని, అన్ని సమస్యలను పరిష్కరించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కే వెంకటరమణారెడ్డి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సానిటేషన్, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాలపై చర్చించారు. సమిష్టి కృషితో పట్టణ అభివృద్ధికి పాటుపడుదామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ దేవేందర్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో క్రికెట్ పోటీలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో ఎస్సై ఆంజనేయులు గాంధారికి బదిలీపై వెళ్లిన సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు తాడ్వాయికి చెందిన క్రీడాకారులు టీములుగా ఏర్పడి ఆడారు. గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి బదిలీపై వెళ్లి ఎస్సై ఆంజనేయులను క్రీడాకారులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవులు, వైస్ ఎంపీపీ నర్సిముం, వీడీసీ చైర్మన్ రాజు, ఎస్సై ఆంజనేయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కంకర క్వారీకి అనుమతిని రద్దు చేయాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని అబ్దుల్ నగర్ శివారులో 125,3-34సర్వే నంబరులో కంకర క్వారీకి అనుమతిని రద్దు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని బ్రాహ్మజీవాడికి చెందిన గ్రామస్తులు సోమవారం ఈ విషయమై కృష్ణాజివాడి కార్యదర్శి, తహసీల్దార్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కంకర క్వారీ డస్ట్ పొలాల్లో పడితే పంటలు పండవన్నారు. బ్లాస్టింగ్ జరిగితే పెద్దరాళ్లు పొలాల్లో పడితే ప్రమాదాలు జరుగుతాయన్నారు.



ఆధ్యాత్మికం

కొనసాగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలు



రాజంపేట : రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం మల్లిఖార్జున స్వామి కల్యాణం, అగ్గిగుండాల కార్యక్రమాలను నిర్వహించారు. అన్నదానం చేశారు.

శ్రీశైలంకు పాదయాత్ర



బాన్సువాడ : బాన్సువాడ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సోమవారం శివస్వాములు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. సంగమేశ్వర శివాలయంలో ఇరుముడి కట్టుకుని ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. శివరాత్రి పర్వదినం రోజున శ్రీశైలంకు చేరుకుంటామని శివ దీక్ష గురుస్వామి సుభాష్ తెలిపారు. శివనామస్మరణతో పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు. పాదయాత్రగా వెళ్లిన వారిలో పోశిరాం తదితరులు ఉన్నారు.